# BCCFA/BCGFA - SN201

B.Com. (Genl)/B.Com. (CAS)/B.Com. (Computer Applications)/B.Com (Voc) DEGREE EXAMINATION, NOVEMBER - 2022

(SECOND SEMESTER) (CBCS Pattern)
COMMERCE
Financial Accounting (New Regulation)
(NOTE: 2021-22 ADMITTED STUDENTS HAVE TO ANSWER THE QUESTIONS IN ENGLISH MEDIUM ONLY)

**Time : 3 hours** **Max. Marks : 75**

## SECTION - A (5 × 5 = 25)

Answer any **Five** of the following questions

1. Written down value method.

   తగ్గుతున్న నిల్వల పద్ధతి.

2. Secret Reserve.

   రహస్య రిజర్వు.

3. Holder in due Course.

   గడువు నాటికి హోల్డరు.

4. Proforma Invoice.

   ప్రొఫార్మా ఇన్వాయిస్.

5. Joint Bank Account.

   ఉమ్మడి బాంకు ఖాతా.



Scanned with OKEN Scanner

6. Discounting Bill of Exchange.

బిల్లు డిస్కౌంటు చేయడం.

7. Abnormal Loss.

అసాధారణ నష్టం.

8. Factors for charging Depreciation.

తరుగుదల ఏర్పాటుకు కారకాలు.

## SECTION - B (5 × 10= 50)

Answer **five** questions

9. a) Discuss the merits and demerits of Diminishing Balance methods of calculating depreciation.

తరుగుదల లెక్కించేందుకు తగ్గుతున్న నిల్వల పద్ధతి ప్రయోజనాలు, అప్రయోజనాలు చర్చించండి.

OR

b) On 1st January 2012, a machinery was purchased for ₹8,000. It was sold on 30th June 2015 for ₹6,000. Depreciation is charged at 10% on original cost. Books are closed on 31st December every year. Find out the profit or loss on the sale of machinery.

1 జనవరి 2012 న రూ. 8,000 కు ఒక యంత్రాన్ని కొనుగోలు చేసారు. 30 జూన్ 2015న దాన్ని రూ. 6,000 కు అమ్మినారు. అసలు ధరపై 10% తరుగుదల లెక్కిస్తారు. ప్రతి సం॥ 31 డిసెంబరులో ఖాతాలు మూసి వేస్తారు. యంత్రం అమ్మకంపై లాభం లేక నష్టము లెక్కించండి. యంత్రం ఖాతా చూపండి.

10. a)

b)

11. a)

**10.** a) Explain various types of Reserves.

వివిధ రకాల రిజర్వుల గురించి వివరించండి.

OR

b) A firm desires to debit its Profit and Loss Account with a uniform figure every year in respect of Repairs and Renewals. In creating a Repairs and Renewals provision by charging Rs. 45,000 every year. Actual repairs Rs. 4,500 in 2011, Rs. 12,000 in 2012 and Rs. 16,500 in 2013. Show the provision for Repairs and Renewal Account.

ఒక సంస్థ మరమ్మత్తులు మరియు నవీకరణ కోసం ప్రతి సంవత్సరం సమాన మొత్తమును లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయాలని భావించడమైనది. దానికైన మరమ్మత్తులు మరియు నవీకరణ రిజర్వు ఖాతాను తెరచి ప్రతి సంవత్సరం రూ. 45,000 క్రెడిట్ చేశారు. అసలు మరమ్మత్తులు ఖర్చులు 2011లో రూ. 4,500, 2012 లో రూ. 12,000, 2013 లో రూ. 16,500 అయినవి. మూడు సంవత్సరాలకు మరమ్మత్తులు మరియు నవీకరణ రిజర్వు ఖాతాను చూపండి.

**11.** a) X sold goods for Rs. 5,000 to Y at 10% trade discount. Y accepted a bill for the amount due for a period of 3 months and sent to X. X discounted the bill for Rs. 4,350. On due date the bills is dishonoured and incurred 10 noting charges.

Pass Journal entries in the books of both parties.

X రూ. 5,000 సరుకులను 10% వర్తకపు డిస్కౌంటుతో Y కు అమ్మగా Y తను ఇవ్వవలసిన మొత్తానికి 3 నెలల బిల్లును అంగీకరించి X కు పంపగా X దానిని రూ. 4,350 లకు బ్యాంకు వద్ద డిస్కౌంటు చేసుకున్నాడు. గడువు రోజున బిల్లు అనాదరణ పొందగా ధృవీకరణ ఖర్చులు రూ. 10 అయినాయి. ఇద్దరి పుస్తకాలలో చిట్టా పద్దులు వ్రాయండి

OR

b) Pushpa purchases goods with Rs. 50,000 from Raghu on 1st August, 2014. She accepted a bill for Rs. 50,000 payable 2 months after due. Raghu gets the bill discounted at 5% p.a.

Pass Journal entries in the books of Pushpa and Raghu.

పుష్ప రూ. 50,000 ల సరుకును రఘు వద్ద 1-8-2014న కొనుగోలు చేసెను. అందుకుగాను ఆమె రూ. 50,000 లకు 2 నెలలకు బిల్లును అంగీకరించెను. రఘు ఆ బిల్లును తన బ్యాంకు వద్ద సం॥ రానికి 5% చొప్పున డిస్కౌంట్ చేసుకొనెను. ఇరువురి పుస్తకాలలో చిట్టాపద్దులు వ్రాయండి.

12. a) X and Co. consigned goods costing Rs. 1,00,000 at Invoice price of 20% on cost to Y and Co. Consignor paid Rs. 10,000 expenses. Consignee received the goods and paid Rs. 6,000 recurring expenses and Rs. 4,000 non-recurring expenses. 3/4 of goods were sold for Rs. 1,50,000 and Consignees are entitled to a commission of 5% on sales. The final balance due is paid by draft. Show ledger accounts in the books of X and Co.

X అండ్ కో రూ. 1,00,000 ఖరీదు గల సరుకులను ఖరీదుపై 20% లాభం కలిపి ప్రొఫార్మాయిన్వాయిస్ ధరకు Y అండ్ కో కం. కన్సైన్‌మెంటుపై పంపినారు. కన్సైనార్ చెల్లించిన ఖర్చులు రూ. 10,000. కన్సైనీ సరుకుల స్వీకరించి పునరావృతమయ్యే ఖర్చులు రూ. 6,000 పునరావృతం కాని ఖర్చులు రూ. 4,000 ఖర్చు చేసినారు. 3/4 వంతు సరుకులను రూ.1,50,000 లకు అమ్మిఆ మొత్తం మీద 5% కమీషన్ తీసుకోనడానికి అంగీకరించినారు. చివరికి ఇవ్వవలసిన మొత్తాన్ని డ్రాఫ్టు ద్వారా పంపినారు. X అండ్‌కో పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

OR

b) Arun consigned 500 wall clocks costing Rs. 200 each to Sanjay and paid Rs. 10,000 for Packing and Carriage Sanjay received goods and paid Rs. 50,000 as advance and sold 450 clocks at the rate of Rs. 300 each and incurred godown rent Rs. 8,000. Selling expenses Rs. 12,000. He also charged 5% commission on sales. The final balance is remitted by a bank draft. Prepare ledger accounts in the books of Arun.

అరుణ్ 500 గోడ గడియారాలను ఒక్కొక్కటి రూ. 200 ల చొప్పున సంజయ్‌కు కన్సైన్‌మెంటు పద్ధతిపై పంపి ప్యాకింగ్, రవాణాలకు రూ. 10,000 లు చెల్లించినాడు. సంజయ్ సరుకులను స్వీకరించి బయానాగా రూ. 50,000 లు పంపి 450 గడియారాలను ఒక్కొక్కటి రూ. 300 చొ॥న అమ్మినాడు. సంజయ్ అమ్మకాల మీద 5% కమీషన్ తీసుకున్నాడు. అతడు గిడ్డంగి అద్దె రూ. 8,000 లు, అమ్మకపు

[P.T.O.

ఖర్చులు రూ. 12,000 లు చెల్లించినాడు. చివరికి ఇవ్వవలసిన మొత్తాన్ని బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా పంపినాడు. అరుణ్ పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను తయారుచేయండి.

13. a) Rama and Krishna join together to construct rooms for Rs. 2,50,000 sharing profits and losses equally. A joint Bank Account was opened in which Rama and Krishna deposited Rs. 50,000 each.

They incurred the following costs.

| | Rs. |
|---|---|
| Materials purchased | 1,00,000 |
| Wages | 50,000 |
| Materials supplied by Rama | 7,500 |
| Materials supplied by Krishna | 10,000 |

Krishna took over stock of materials valued at Rs. 5,000.

Prepare necessary Accounts.

రామ మరియు క్రిష్ణ కలిపి ఉమ్మడిగా రూములు కట్టుటకు ఒప్పందమైనది. కాంట్రాక్ట్ ధర మొత్తం రూ. 2,50,000. వీరిద్దరూ లాభనష్టాలను సమానంగా పంచుకొంటారు. ఉమ్మడి బాంకు ఖాతాను తెరచి ఒక్కొక్కరు రూ. 50,000 సమకూర్చారు. వారి కాంట్రాక్టు వ్యవహారాలు క్రింది విధంగా ఉన్నవి.

| | రూ. |
|---|---|
| వస్తు సామగ్రి కొనుగోలు | 1,00,000 |
| వేతనాలు | 50,000 |
| రామ సరఫరా చేసిన సామగ్రి | 7,500 |
| క్రిష్ణ సరఫరా చేసిన సామగ్రి | 10,000 |



Scanned with OKEN Scanner

కాంట్రాక్టు పూర్తి కాగానే అందినది. మిగిలిన వస్తు సామగ్రిని క్రిష్ణ రూ. 5,000 లకు తీసుకొన్నాడు. ఉమ్మడి వ్యాపార పుస్తకాలలో అవసరమైన ఖాతాలను తయారుచేయండి.

OR

b) X and Y enter into Joint Venture sharing profit 3/5th and 2/5ths. X is to purchase timber in Madhya Pradesh and forward it to Y in Delhi. X purchases timber worth ₹10,000 and pays ₹1,000 as expenses. Y received the consigned and immediately accepted X's draft for ₹8,000. X gets discounted for Rs. 7,850. Y sold the timber for ₹16,000. He had to spend ₹350 for fire insurance and ₹300 for other expenses. Under the agreement he is entitled to a commission of 5% sales.

Give ledger accounts in the books of X and Y.

X, Y లు లాభాలను 3/5, 2/5 వంతు పంచుకొనే విధంగా ఉమ్మడి వ్యాపారంలో ప్రవేశించారు. దానిని X మధ్యప్రదేశ్‌లోని టేకును కొనుగోలు చేసి ఢిల్లీలో ఉన్నటువంటి Y కి పంపవలెను. X రూ. 10,000 ల టేకును కొని, దాని మీద రూ. 1,000 లు ఖర్చుల కింద చెల్లించినాడు. 'Y' కన్‌సైన్‌మెంటును తీసుకొని, వెంటనే X యొక్క రూ. 8,000 ల బిల్లును అంగీకరించినాడు. X రూ. 7,850 లకు డిస్కౌంటు చేసుకొన్నాడు. Y టేకును రూ. 16,000 లకు అమ్మినాడు. రూ. 350 లను అగ్ని భీమాకు, రూ. 300 లను ఇతర ఖర్చుల కింద అతను వెచ్చించినాడు. ఒప్పందం ప్రకారం అతనికి అమ్మకాల మీద 5% కమీషను తీసుకొనే హక్కు ఉన్నది.

X, Y పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను చూపండి.

***



Scanned with OKEN Scanner